
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 123 | గురువారం 27 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# మంగళగిరిలో మోడరన్ రైతు బజార్





**శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్**

**రూ.18.55 కోట్ల వ్యయంతో 5.90 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణం**

**అరబిందో ఫార్మా ట్రస్ట్ సీఎస్ఆర్ నిధులతో ఈ ప్రాజెక్టుకు శ్రీకారం**

**రిటైల్, హోల్ సేల్ స్టాళ్లు, కోల్డ్ స్టోరేజీతో కూడిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్**

**మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా ఈ నిర్మాణం**

మంగళగిరిని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరో కీలక ముందడుగు వేశారు. మంగళగిరి పట్టణంలోని నిడమర్రు రైల్వే గేట్ సమీపంలో రూ.18.55 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అత్యాధునిక 'మోడరన్ రైతు బజార్' నిర్మాణ పనులకు ఆయన గురువారం భూమిపూజ చేసి, శంకుస్థాపన చేశారు. సుమారు 5.90 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మించనున్నారు.

## అమరావతిలోని వీఐటీ-ఏపీ, ఆక్టేవ్ మధ్య కీలక ఒప్పందం

**ఏఐ, ఎంఎల్, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విద్యార్థులకు శిక్షణ**

**రెండేళ్ల కాలపరిమితితో వీఐటీ-ఏపీ, ఆక్టేవ్ మధ్య ఒప్పందం**

**విద్యార్థులకు నేరుగా లభించనున్న రియల్-టైమ్ అనుభవం**



## ఓయూకు రూ.వెయ్యి కోట్లు ఇస్తానని..
# ఒక్క రూపాయి ఇవ్వలేదు

**భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు**



హైదరాబాద్:
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ)కి రూ.వెయ్యి కోట్లు ఇస్తానని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. హైదరాబాద్ తార్నాకలోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిధులు ప్రకటించి ఏడాది గడిచినా.. రూపాయి కూడా మంజూరు చేయలేదన్నారు. "టీచర్లకు జీతాలు ఇచ్చేందుకు డబ్బులు లేవని స్వయంగా సీఎం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దారిలోనే.. కాంగ్రెస్ ప్రభుత్వం వెళ్తోంది. విద్యార్థుల విషయంలో మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదని చెప్తూనే ఉన్నాం. పాలిటెక్నిక్ కోర్సు కూడా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సు. పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్‌లోకి వెళ్లకుండా అడ్డుకోవటం సరికాదు. మీ నిర్ణయం సరైనది అయితే.. మళ్లీ కమిటీ ఎందుకు వేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.15వేల కోట్లకు చేరాయి. యంగ్ ఇండియా స్కూల్స్ అని గొప్పగా చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. పాలిటెక్నిక్ కాలేజీలను రద్దు చేసి.. భూములు స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారు. తెలంగాణలో విద్యార్థులు వారి హక్కుల కోసం పోరాడుతున్నారు. ఇది అంతం కాదు.. ఆరంభం మాత్రమే. విద్యార్థులను రాజకీయంగా వాడుకునే కాన్సెప్ట్‌కు మేం వ్యతిరేకం. వారి ఉద్యమంలోకి మేం వెళ్లం.. నైతికంగానే మద్దతు ఇస్తాం" అని రామచందర్‌రావు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో
# పౌష్టికాహారం

- తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు గుడ్‌న్యూస్.
- ఆగస్టు 31 నుండి మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులకు పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించే పథకాన్ని ప్రారంభించనుంది.
- హరేకృష్ణ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఆధునిక సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా 42 వేల మందికి పైగా విద్యార్థులకు ఈ సేవలు అందనున్నాయి.




హైదరాబాద్
ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల విద్యార్థులకు ప్రతిరోజూ పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించేందుకు ఏర్పాట్లు చేసింది. మంచిర్యాల జిల్లా పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో 4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూఫ్ టాప్ ఆటోమేటెడ్ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేశారు. సింగరేణి సీఎస్ఆర్ నిధులు, హరేకృష్ణ ఫౌండేషన్ సహకారంతో 42 వేల మంది విద్యార్థులకు ఒకే సమయంలో అల్పాహారం, 5 వేల మంది కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు అర్ధాకలితో ఉండకూడదన్న నిర్ణయంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అల్పాహార పథకం మంచిర్యాల జిల్లా లో ఆగస్టు 31వ తేదీన ప్రారంభం కానుంది. ఈ కిచెన్‌కు హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అమలు భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఆధునిక సదుపాయాలతో నిర్మించిన ఈ సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లోని విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించనున్నారు. ఈ కిచెన్ ద్వారా 18 మండలాల్లోని 691 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 42,450 మంది విద్యార్థులకు, అలాగే 13 జూనియర్ కాలేజీల్లో చదువుతున్న 6,654 మంది విద్యార్థులకు ప్రతిరోజూ బ్రేక్‌ఫాస్ట్ అందించనున్నారు.



## నకిలీ వైద్యులపై
# కఠిన నిఘా

- హైదరాబాద్ లో 12 మంది అరెస్ట్.. సజ్జనార్ తీవ్ర హెచ్చరిక
- నకిలీ వైద్యులపై హైదరాబాద్ పోలీసుల ఉక్కుపాదం
- విద్యార్హతలు లేని కొందరు డాక్టర్లమంటూ చెలామణి అవుతున్నారన్న సజ్జనార్
- నకిలీ డాక్టర్ల బారిన పడొద్దని ప్రజలకు హెచ్చరిక

హైదారాబాద్
వైద్యం పేరుతో అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులపై హైదరాబాద్ నగర పోలీసులు ఉక్కుపాదం మోపారు. నగరంలో కనీస అర్హతలు లేకుండా క్లినిక్‌లు నిర్వహిస్తున్న నకిలీ వైద్యులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 12 మందిని గుర్తించి కఠిన చర్యలు తీసుకున్నామని పోలీస్ కమిషనర్ సజ్జనార్ వెల్లడించారు.

# జగన్ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల ధ్వంసం

**పోలవరం పనులను జగన్ నిర్లక్ష్యం చేశారన్న అచ్చెన్నాయుడు**

**ఆ ప్రాజెక్టును గోదావరి జలాల్లో ముంచేశారని మండిపాటు**

**గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును ప్రారంభిస్తామని వెల్లడి**

అమరావతి
వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను సర్వనాశనం చేశారని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ పోలవరం పనులను నిర్లక్ష్యం చేయకుండా కొనసాగించి ఉంటే రాష్ట్రంలో ఎల్ నినో పరిస్థితులు వచ్చినా రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదని వ్యాఖ్యానించారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హంద్రీనీవా ప్రాజెక్టుపై 16 నెలల్లోనే రూ.3,500 కోట్లు ఖర్చు చేసి కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సాగునీరు అందించామని అచ్చెన్నాయుడు తెలిపారు. గతంలో 74 శాతం మేర పూర్తయిన పోలవరం ప్రాజెక్ట్‌ను వైసీపీ ప్రభుత్వం రాగానే ఒక ఏడాది పాటు నిరంతరాయంగా పూర్తి చేసి ఉంటే ఇక్కట్లన్నీ - మిగతా3లో



# ఆందోళన వద్దు... అర్హులందరికి నేతన్న సాయం..!!

**ధర్మవరం**

నేతన్నల సంక్షేమం, ఆర్థిక భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతి నేతన్నకు నేతన్న సేవలో పథకం ద్వారా ప్రభుత్వ ఆర్థిక ప్రయోజనం అందేలా అధికారులు సమగ్రంగా పనిచేయాలని ఆదేశించారు. ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో గురువారం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, హ్యాండ్లూమ్ ఏడి అప్పాజీ, చేనేత శాఖ అధికారులతో మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతన్న సేవలో పథకం అమలు తీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పథకం ద్వారా ఇప్పటివరకు ఎంతమంది నేతన్నలకు ప్రయోజనం అందింది, అర్హత ఉన్నప్పటికీ ఇంకా ఎంతమందికి ప్రయోజనం అందలేదు, అందకపోవడానికి గల కారణాలు ఏమిటనే అంశాలపై అధికారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, ఈ అంశంపై ఇప్పటికే సంబంధిత రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్, కలెక్టర్ తదితర ఉన్నతాధికారులతో తాను చర్చించిన విషయాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులకు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలోనూ నేతన్నల సంక్షేమం,



అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతన్నల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న నేతన్న సేవలో పథకం ద్వారా మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 71,536 మంది నేతన్నలకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు మంత్రి తెలిపారు. పథకానికి సంబంధించి కొత్తగా 36,617 దరఖాస్తులు అందాయని, వీటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజమైన అర్హులను గుర్తించే ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోందని వెల్లడించారు. అర్హులైన నేతన్నలను గుర్తించేందుకు అధికారులు ఇంటింటికీ వెళ్లి పరిశీలన నిర్వహిస్తున్నారని, ఈ లబ్ధిదారుల గుర్తింపు కార్యక్రమాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పథకం ప్రయోజనం పొందేందుకు అర్హత ఉన్న ఏ ఒక్క నేతన్న కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క నేతన్నకూ నేతన్న సేవలో పథకం వర్తింపజేస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరడమే ప్రభుత్వ లక్ష్యం. అర్హత ఉన్న ఒక్క నేతన్నకు కూడా అన్యాయం జరగకూడదు. ఎక్కడైనా అర్హుడికి అన్యాయం జరిగినట్లు తేలితే సహించేది లేదు అని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులకు స్పష్టీ చేసారు. అర్హులైన ప్రతి నేతన్నకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

# బాధలు పంచుకుంటే భరోసా దొరుకుతుంది..!!





**...శ్రీశైలం విషాద బాధిత కుటుంబానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ పరామర్శ**

**.....బత్తలపల్లి టీచర్స్ కాలనీలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి**

**.....తక్షణ సాయంగా రూ.50 వేల ఆర్థిక సహాయం.. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా**

**.....రానున్న నెలలో కొత్త పింఛన్ మంజూరుకు చర్యలు తీసుకుంటాం:**

**బత్తలపల్లి, .** శ్రీశైలంలో చోటుచేసుకున్న విషాదకర ఘటనలో ధర్మవరం నియోజకవర్గం, బత్తలపల్లి చెందిన కుటుంబ సభ్యులు మృతి చెందడం పట్ల రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గురువారం బత్తలపల్లి మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీలో ఉన్న బాధిత కుటుంబ స్వగృహానికి మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆర్డిఓ రాంభూపాల్ రెడ్డి, ఎమ్మార్వో ఈశ్వర ప్రసాద్, ఎంపీడీవో కిష్టప్ప, తదితర అధికారులతో కలిసి వెళ్లారు. కుటుంబ సభ్యుడు గోకల రాముడును పరామర్శించి, ప్రస్తుత కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. శ్రీశైలంలో జరిగిన ఘటనలో కుటుంబ సభ్యులను కోల్పోయిన నేపథ్యంలో గోకల రాముడు కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితులను మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి ప్రస్తుతం ఉన్న అవసరాలు, ఆర్థిక పరిస్థితి తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.

**తక్షణ సాయంగా రూ.50 వేల ఆర్థిక సహాయం....**

బాధిత కుటుంబానికి తక్షణ ఉపశమనంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు తనవంతుగా రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కష్ట సమయంలో కుటుంబం ఒంటరిగా లేదని, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అన్ని విధాలా అండగా ఉంటారని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అదేవిధంగా కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తరఫున అందించగల ఇతర సహాయ సహకారాలపై మంత్రి అక్కడికక్కడే ఆర్డిఓ, ఎమ్మార్వో, ఎంపీడీవో, తదితర అధికారులతో చర్చించారు.

**సమస్యలను పంచుకుంటే పరిష్కారం దొరుకుతుంది**

జీవితంలో ఎలాంటి సమస్య ఎదురైనా దానికి పరిష్కారం ఉంటుంది. కష్టకాలంలో ఆత్మీయులతో, కుటుంబ సభ్యులతో, స్నేహితులతో మాట్లాడాలి. సమస్యను పంచుకుంటే పరిష్కారానికి మార్గం దొరుకుతుంది. ఆవేశానికి లోనై ఆత్మహత్య వంటి తీవ్రమైన నిర్ణయాలకు ఎవరూ పాల్పడవద్దు అని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి బిజెపి మండల అధ్యక్షులు ఆకులేటి భాస్కర్, ఆకులేటి వీరనారప్ప, కోటి బాబు, తిరుపతయ్య, మల్లికార్జున, తదితర స్థానిక నాయకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## పోస్టాఫీసుల్లో 25 వేల ఉద్యోగాలు..

పదో తరగతి అర్హతతో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనుకునే నిరుద్యోగులకు భారత తపాలా శాఖ (×అంఋు్రాశీర్) శుభవార్త చెప్పింది. దేశవ్యాప్తంగా వివిధ పోస్టల్ సర్కిళ్లలో ఖాళీగా ఉన్న 25,000కు పైగా గ్రామీణ డాక్ సేవక్ (+ఖా) పోస్టుల భర్తీకి భారీ నోటిఫికేషన్ విడుదల చేసింది. బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ (ద్రీపీ), అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ (ూద్రీపీ), డాక్ సేవక్ విభాగాల్లో ఈ నియామకాలు చేపట్టనున్నారు. ఈ ఉద్యోగాలకు ఎటువంటి రాత పరీక్ష గానీ, ఇంటర్వ్యూ గానీ లేకుండా కేవలం పదో తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక చేయనుండటం విశేషం.

**రాష్ట్రాల వారీగా ఖాళీలు, ముఖ్యమైన తేదీలు**

ఈ నోటిఫికేషన్ ద్వారా దేశవ్యాప్తంగా 25,000కు పైగా పోస్టులను భర్తీ చేయనుండగా, అందులో ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 918, తెలంగాణలో 419 పోస్టులు ఉన్నట్లు సమాచారం. అయితే, తుది ఖాళీల వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌లోని నోటిఫికేషన్ చూడాలని అధికారులు సూచిస్తున్నారు.

వన్–టైమ్ రిజిస్ట్రేషన్ (ాు=) ప్రారంభం: 2026 ఆగస్టు 31

రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: 2026 సెప్టెంబర్ 19 (సాయంత్రం 5 గంటల వరకు)

ఆన్‌లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు: 2026 సెప్టెంబర్ 2 నుంచి 2026 సెప్టెంబర్ 21(సాయంత్రం 5 గంటల వరకు

దరఖాస్తుల సవరణకు అవకాశం: సెప్టెంబర్ 23, 24 తేదీల్లో

**అర్హతలు, వయోపరిమితి**

గుర్తింపు పొందిన బోర్డు నుంచి పదో తరగతి (సెకండరీ స్కూల్ ఎగ్జామినేషన్) ఉత్తీర్ణులైన వారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. గణితం, ఇంగ్లీష్ సబ్జెక్టులలో తప్పనిసరిగా పాసై ఉండాలి. అలాగే, దరఖాస్తు చేసే సర్కిల్‌కు సంబంధించిన స్థానిక భాషలో ప్రావీణ్యం ఉండాలి. అభ్యర్థుల వయసు దరఖాస్తు చివరి తేదీ నాటికి 18 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉండాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 5 ఏళ్లు, ఓబీసీ అభ్యర్థులకు 3 ఏళ్లు, దివ్యాంగులకు వయోపరిమితిలో సడలింపులు ఉంటాయి. బేసిక్ కంప్యూటర్ పరిజ్ఞానం, సైకిల్ తొక్కడం వచ్చి ఉండటం అదనపు అర్హతగా పరిగణిస్తారు.

**ఎంపిక విధానం, వేతనం**

ఈ ఉద్యోగాలకు అభ్యర్థులను పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా రూపొందించిన మెరిట్ జాబితా ద్వారా ఎంపిక చేస్తారు. ఎంపికైన అభ్యర్థులను డాక్యుమెంట్ వెరిఫికేషన్ కోసం పిలుస్తారు. బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ (ద్రీపీ) పోస్టుకు నెలకు రూ.12,000 నుంచి రూ.29,380 వరకు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ (ూద్రీపీ)/డాక్ సేవక్ పోస్టుకు రూ.10,000 నుంచి రూ.24,470 వరకు టైమ్ రిలేటెడ్ కంటిన్యూటీ అలవెన్స్ (౬=జూా) రూపంలో వేతనం లభిస్తుంది.

**దరఖాస్తు ఫీజు, విధానం**

జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన పురుష అభ్యర్థులు రూ.100 దరఖాస్తు ఫీజు చెల్లించాలి. మహిళలు, ఎస్సీ/ఎస్టీ, దివ్యాంగులు, ట్రాన్స్‌విమెన్ అభ్యర్థులకు ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ఱఅంఋుజూశీర్.స్త్రశీఙ.ఱఅ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనధికారిక లింకులు, తప్పుడు సమాచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. పూర్తి వివరాలు, సర్కిళ్ల వారీగా ఖాళీల జాబితా కోసం అధికారిక

## ఐదేళ్ల పాలనలో బాధ్యతగా వ్యవహరించా..!!




**-మొదటిపేజీ తరువాయి**

కోసం 90 కోట్లు మంజూరయ్యాయని, ప్రభుత్వం నిధులు ఇచ్చినా పనులు ఎందుకు పూర్తి చేయలేదని, ఎల్.నినో పరిస్థితుల వలన త్రాగునీటి సమస్య జఠిలంగా ఉందని, ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల పనులు పూర్తి చేయడం లేదని, వెంటనే పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మడకశిర ప్రాంతం కరువు ప్రాంతం అని, మడకశిర, అమరాపురంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, సంబంధిత ఎస్ఈలు డిఈలతో సమావేశం పెట్టుకొని సమస్య పరిష్కరించాలని కోరారు. తమ కూటమి ప్రభుత్వానికి రైతులపై అవ్యాజమైన ప్రేమ ఉందని, 3800 కోట్లు ఖర్చు చేసి హెచ్.ఎన్.ఎస్.ఎస్ కాలువను వెడల్పు చేసి నీరు తీసుకువచ్చామన్నారు. మల్యాల నుంచి కుప్పం వరకు త్రాగు, సాగునీరు అందిస్తున్నామన్నారు. ఎల్.నినో వల్ల తుంగభద్ర డ్యామ్ కు పూర్తిగా నీరు రాలేదని, ప్రభుత్వం వచ్చే నీటిని త్రాగునీటికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. త్రాగునీటికి నిధుల కొరత రాకుండా చూసుకుంటామన్నారు. జిల్లాలో ఇరిగేషన్ లేని చోట పశుగ్రాసం కొరత వస్తుందని, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి పశుగ్రాసం కొరత రాకుండా చూడాలన్నారు. అనంతపురం జిల్లా నుంచి అధికారుల టీం కర్ణాటకలోని చెల్లికెర తాలూకాలో వెళ్లి విబిజిరాంజీ పథకం కింద పనులు పరిశీలించాలని, అక్కడ ఆ పనులను రైతులతో అనుసంధానం చేస్తే ఇక్కడ కూడా అలా చేసేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పావగడ– మధుగిరి వరకు పనులు పూర్తిచేసి కళ్యాణదుర్గం నుంచి తుమకూరు వరకు తొందరలో రైలు తీసుకెళ్లేలా చూస్తామన్నారు. పెనుగొండ పరిధిలోని సాకర్లపల్లి వద్ద 29 కోట్ల రూపాయలతో రైల్వే బ్రిడ్జి మంజూరు చేశామని, పనులు మొదలయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి మాట్లాడుతూ ఎమ్మెల్సీగా గొప్ప అవకాశాన్ని తనకు కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ కి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ రెండేళ్లుగా అనంతపురం అర్బన్ కు సంబంధించి త్రాగునీటి పైప్లైన్ పనులు చాలా పెండింగ్ ఉన్నాయని, రూరల్ లో త్రాగునీటి సమస్య ఉందని, రెండేళ్ల నుంచి కాంట్రాక్టర్ సమస్య ఉందని, పనులను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణకు మరియు సాగునీటి నిర్వహణకు సంబంధించి యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు ఆయా శాఖల ఉమ్మడి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ తనిఖీ చేసిన తహసిల్దార్



**మడకశిర** మండల పరిధిలోని జిల్లెడగుంట పోలింగ్ స్టేషన్ 257 పోలింగ్ బూత్ ను గురువారం తహసిల్దార్ పూజారి ముకుంద ఆకస్మికంగా తనిఖీ చేశారు. గతంలో సర్ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది రామకృష్ణ, మాజీ సర్పంచ్ రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

## బ్యాంకుల్లో దొంగతనాలు- సైబర్ నేరాల నియంత్రణ.

**బ్యాంకు అధికారులే కీలక పాత్ర పోషించాలి.**

**పోలీస్ శాఖతో --బ్యాంకుల అధికారులు సమన్వయం పాటించాలి.**

**ధర్మవరం డి ఎస్ పి జగన్నాథ రాజు.**

**ధర్మవరం ఆగస్టు 27** : బ్యాంకుల్లో భౌతిక దొంగతనాల నివారణ సీసీటీవీ కెమెరాలు –




– బ్యాంకు లోపల, బయట, ఎటిఎం లు, ప్రవేశ ద్వారాలు, నగదు కౌంటర్ల వద్ద 24ఐ7 పనిచేసే సీసీటీవీ లు ఏర్పాటు చేయాలని, సీసీటీవీ బ్యాకప్ -- రికార్డింగ్ కనీసం నిర్ణీత కాలం భద్రంగా ఉండేలా చూడాలని కెమెరాలు పనిచేయకపోతే వెంటనే మరమ్మతులు చేయాలని, అలారం వ్యవస్థ -- అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు సమాచారం అందేలా సెక్యూరిటీ అలారమ్ /పానిక్ అలారమ్ ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ భద్రత -- పరిమిత ప్రవేశం, అలారం, సీసీటీవీ వంటి భద్రతా చర్యలు ఉండాలని, రాత్రి భద్రత -- అవసరమైన చోట సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసి, వారి విధులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, నగదు తరలింపు -- అధిక మొత్తంలో నగదు తరలించే సమయంలో భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా -- బ్యాంకులో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు, తరచూ వచ్చే అనుమానాస్పద కస్టమర్లపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎమర్జెన్సీ కాంటాక్ట్ లిస్ట్ -- స్థానిక పోలీస్ స్టేషన్,సి ఐ , బ్యాంకు ఉన్నతాధికారుల అత్యవసర ఫోన్ నంబర్లు సిబ్బందికి అందుబాటులో ఉంచాలని, మోక్ డ్రిల్స్ -- దోపిడీ, అగ్ని ప్రమాదం, అత్యవసర పరిస్థితులపై సిబ్బందికి కాలానుగుణంగా మాక్ డ్రిల్స్ నిర్వహించాలి. అనుమానాస్పద లావాదేవీ గుర్తించినప్పుడు కస్టమర్‌ను వెంటనే అప్రమత్తం చేయాలని .ఫ్రాడ్ మానిటరింగ్ -- అనుమానాస్పద ఖాతాలు, మ్యూల్ అకౌంట్లు, అకస్మాత్తుగా అధిక మొత్తాలు జమ/డెబిట్ అవుతున్న ఖాతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని బ్యాంకు అధికారులు కు తెలియజేసారు .ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సి ఐ రెడ్డప్ప పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్ ద్వారా రేషన్ పంపిణీ కష్టంగా ఉంది.

**తాసిల్దార్ తో పాటు టిడిపి మండల కన్వీనర్ కు వినతి పత్రం అందజేసిన మండల డీలర్ల సంఘం.**





**గోరంట్ల ఆగస్టు 27** డీలర్ వ్యవస్థ గత నెల నుంచి క్యూఆర్ కోడ్ తో రేషన్ పంపిణీ విధానం తో చాలా ఇబ్బంది పడుతున్నారు డీలర్లు లబ్ధిదారులు రేషన్ పంపిణీ చేసేటప్పుడు ప్రతి మూడు బస్తాలకు క్యూఆర్ కోడ్ చేయడం వల్ల డీలర్లకు చాలా ఇబ్బంది కలుగుతుంది అందులోను అప్పుడప్పుడు సర్వర్ బిజీ నెట్ వర్క్ సమస్య వల్ల సకాలంలో మనం అందించే నిత్యవసర సరుకులు సకాలంలో అందించలేకపోతున్నాం తద్వారా మనకు పర్సెంటేజ్ కూడా చాలా తక్కువగా అవుతుంది కనుక దయచేసి ఈ క్యూఆర్ కోడ్ స్కానింగ్ విషయంలో కొంచెం పై అధికారుల దృష్టికి తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం అలాగే గతంలో గత ప్రభుత్వంలో ఎండియు వ్యవస్థ ఉన్నప్పుడు చాలా అద్వానంగా పంపిణీ జరిగింది కావున అలాగే జరిగే సూచనలు ఉన్నాయి కనుక పై అధికారులకు ఈ సమస్యను తెలియజేయాలని తాసిల్దార్ కి. మరియు గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ చౌదరి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఐరాస కమిటీ ఆరోపణల్ని ఖండించిన భారత్

భారత్‌లోని వివిధ జాతి, మత వర్గాలపై వివక్ష, హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయంటూ ఐక్యరాజ్యసమితికి (ఐరాస) చెందిన ఓ కమిటీ చేసిన వ్యాఖ్యల్ని భారత ప్రభుత్వం ఖండించింది. ఐరాసకు చెందిన కమిటీ ఆన్ ది ఎలిమినేషన్ ఆఫ్ రేషియల్ డిస్క్రిమినేషన్ చేసిన ఆరోపణల్ని పూర్తి స్థాయిలో తిరస్కరిస్తున్నట్లు పేర్కొంది. ఐరాస కమిటీ తన నివేదికలో భారతదేశంలోని షెడ్యూల్డ్ తెగలు , షెడ్యూల్డ్ కులాలు , రోహింగ్యా శరణార్థులు ముఖ్యంగా పౌరసత్వం లేని వ్యక్తులపై పెద్ద ఎత్తున మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతుతన్నారని ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే భారత్‌లో హేట్ స్పీచ్, హేట్ క్రైమ్‌కు (ద్వేషపూరిత నేరాలు) పాల్పడుతున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. బెంగాలీ మాట్లాడే ముస్లింలపై ఘటనలు పెరిగాయని పేర్కొంటూ, వాటికి బాధ్యత వహించేలా చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వాన్ని కోరింది.

అయితే ఇక్కడ ఐరాస కమిటీ విడుదల చేసిన రిపోర్టులోని కొన్ని అంశాలపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో, తప్పుడు కోణంలో రూపొందించిన కమిటీ రిపోర్టు అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ బుధవారం రోజు మీడియాతో మాట్లాడుతూ ఖచీ జజు=ఐ ఆరోపణలకు గట్టి కౌంటర్ ఇచ్చారు. జాతి వివక్షను ఎదుర్కోవడంలో భారతదేశ నిబద్ధతలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు.'ఈ నివేదికలోని దురుద్దేశపూర్వక, రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యల్ని, ఆరోపణల్ని భారత్ పూర్తిగా తిరస్కరిస్తోంది. జాతి వివక్షకు



వ్యతిరేకంగా భారత్ ఎప్పటికీ కట్టుబడి ఉంది. దానిని అణచివేసే చర్యల్లో కూడా ఎప్పటికీ వెనుకడుగు వేయదు.' అని స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి సమీక్షా సమావేశంలోనే భారతదేశం తన రాజ్యాంగ రక్షణలు, బలమైన చట్టపరమైన వ్యవస్థ, విభిన్న సంస్కృతుల సమ్మేళనం, వెనుకబడిన వర్గాల పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని స్పష్టంగా వివరించినట్లు జైస్వాల్ పేర్కొన్నారు.

**కమిటీ ఆరోపణల్ని ఇదివరకే ఖండించిన తుషార్ మెహతా బృందం!**

ఇదే సమయంలో సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా తుషార్ మెహతా నేతృత్వంలోని భారత ఉమ్మడి మంత్రిత్వ శాఖల ప్రతినిధి బృందం ఇదివరకే ఈ ఆధారాల్లేని ఆరోపణలు, కమిటీ పరిధి దాటి చేసిన వ్యాఖ్యల్ని తిరస్కరించిందని ఆయన గుర్తుచేశారు. ఖచీ జజు=ఐ సమీక్ష ఆగస్ట్ 11, 12 తేదీల్లో జెనీవాలో జరిగింది. ఇందులో భారత్ సమర్పించిన 12వ, 21వ సంయుక్త నివేదికల్ని పరిశీలించారు. ఈ నివేదికల్ని భారత్ 2023లో జజు=ఐ కు సమర్పించింది. ఆ సమీక్షలో జాతి వివక్ష నిర్మూలనకు సంబంధించిన అంతర్జాతీయ ఒప్పందం అమలుకు సంబంధించిన పరిపాలనా చర్యలు, అణగారిన వర్గాల్లో సాధించిన పురోగతి, పక్షపాతం ఎదుర్కొనేందుకు చేపట్టిన విధానపర చర్యలు వంటి అంశాలు చర్చించారు.

జెనీవాలోని భారత శాశ్వత మిషన్ ప్రకారం- భారత ప్రతినిధి బృందం దేశంలోని రాజ్యాంగ, చట్టపరమైన రక్షణలు, సానుకూల చర్యలు, ప్రజాస్వామ్య జవాబుదారీ తనం, న్యాయపరమైన పరిష్కారాలు, వైవిధ్యం వంటి విధానాల్ని వివరించింది. అణగారిన వర్గాల కోసం నిరంతరం కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక అభివృద్ధి చర్యల్ని కూడా భారత్ ప్రస్తావించింది. దేశంలోని ప్రతి ఒక్కరికీ సమానత్వం, గౌరవం, అవకాశాలు కల్పించే దిశగా భారత్ తన ప్రయాణాన్ని కొనసాగిస్తోందని భారత ప్రతినిధి బృందం పేర్కొంది. ఇక త్వరలోనే ఐరాస కమిటీ నివేదికలోని పరిశీలనలపై భారత్ నిర్దిష్ట విధానం ప్రకారం అధికారికంగా, సరైన సమాధానం ఇస్తుందని రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఖచీ జజు=ఐ అనేది ప్రపంచవ్యాప్తంగా అన్ని రకాల జాతి వివక్షల నిర్మూలనపై అంతర్జాతీయ కన్వెన్షన్ (×జజు=ఐ) అమలును పర్యవేక్షించే 18 మంది స్వతంత్ర నిపుణుల కమిటీ. 1960ల నాటి నుంచే భారతదేశం ఈ కన్వెన్షన్‌లో క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. అయితే జజు=ఐ ఇచ్చే సూచనలు, సిఫార్సులు కేవలం సలహాల రూపంలోనే ఉంటాయి.

# రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్

దేశంలోని 7 ప్రధాన రైల్వే మార్గాలను ఫోర్- ట్రాక్‌గా (నాలుగు లైన్లు) విస్తరిస్తున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం ప్రకటించారు. దాదాపు 11 వేల కిలోమీటర్ల మేర రైల్వే నెట్‌వర్క్‌ను నాలుగు లైన్లుగా విస్తరించే పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ భారీ ప్రాజెక్టుతో ప్రయాణికుల రద్దీ తగ్గుతుందని భావిస్తున్నారు. సరకు రవాణా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచడం, వేగవంతం చేయడం కూడా ఈ భారతీయ రైల్వే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఉద్దేశంగా చెబుతున్నారు. ఈ 7 హై డెన్సిటీ మార్గాలు మొత్తం రైల్వే నెట్‌వర్క్‌లో కేవలం 16 శాతంగానే ఉన్నప్పటికీ, దేశవ్యాప్తంగా జరుగుతున్న మొత్తం రైల్వే ట్రాఫిక్‌లో ఈ మార్గాల వాటానే సుమారు 41 శాతంగా ఉందని అశ్విని వైష్ణవ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు. దీంతో ఈ మార్గాల్లో సామర్థ్యాన్ని పెంచడం భారతీయ రైల్వేలకు అత్యంత కీలకంగా మారింది. అందుకే వీటిని ప్రాధాన్యత క్రమంలో విస్తరిస్తున్నట్లు, ఈ రద్దీ ఎక్కువగా ఉండే 7 కీలక రైలు మార్గాల అభివృద్ధిపై కేంద్రం ప్రధానంగా దృష్టి సారించినట్లు వెల్లడించారు. ఈ రద్దీ రూట్లలో దిల్లీ- హావ్?డా, ముంబయి- దిల్లీ, హావ్?డా- చెన్నై వంటి కీలక నగరాలు ఉన్నాయి.

**7 హై డెన్సిటీ రైల్వే రూట్లు ఇవే**

దేశంలోని ప్రధాన నగరాలు, ప్రాంతాల్ని అనుసంధానించే ఈ 7 కారిడార్లలో ట్రాక్స్ విస్తరణ వేగంగా జరగనుంది. ఆ 7 ప్రధాన రూట్లు ఇవే!

దిల్లీ- హావ్‌డా
హావ్‌డా- చెన్నై
చెన్నై- ముంబయి
ముంబయి- దిల్లీ



దిల్లీ- చెన్నై
ముంబయి- హావ్‌డా
దిల్లీ- గువాహటి

ఈ మార్గాలు దేశంలోని ప్రధాన ఆర్థిక కేంద్రాలు, నగరాలు, పారిశ్రామిక ప్రాంతాల్ని అనుసంధానిస్తున్నాయి. దీంతో వీటిపై ప్రయాణికుల రైళ్లతో పాటు సరుకు రవాణా రైళ్ల ట్రాఫిక్ కూడా అధికంగా ఉంటుంది. ఇక ఈ ప్రధాన రైల్వే మార్గాల్లో అదనపు ట్రాక్స్ అందుబాటులోకి వస్తే రైళ్లను మరింత సౌకర్యవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ఇప్పటికే ఉన్న ట్రాక్స్‌పై ఒత్తిడి తగ్గడంతో పాటు, ప్రయాణికులు అలాగే సరుకు రవాణా రైళ్లను మరింత సమర్థవంతంగా నడిపించేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. రైలు ప్రయాణాలకు రోజురోజుకూ పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు, వచ్చినా ఎదుర్కొనేందుకు ఈ విస్తరణ ఉపయోగపడుతుందని రైల్వే శాఖ భావిస్తోంది. హై డెన్సిటీ మార్గాల విస్తరణ కేవలం రైళ్ల సంఖ్యను పెంచడానికి మాత్రమే కాకుండా, దేశ రవాణా వ్యవస్థలో రైలు మార్గాల సామర్థ్యాన్ని పెంచే విస్తృత ప్రణాళికలో భాగమని వైష్ణవ్ తెలిపారు. రైలు రవాణా ద్వారా రవాణా ఖర్చుల్ని తగ్గించడం, సరుకు తరలింపును వేగవంతం చేయడం, ప్రయాణికుల రద్దీని నిర్వహించడం వంటి ప్రయోజనాలు ఉంటాయని రైల్వే శాఖ కూడా పేర్కొంది.

**హై డెన్సిటీ మార్గాల్లో 'కవచ్' విస్తరణ**

ఇదిలా ఉండగా, దేశంలోని కీలక రైలు మార్గాల్లో భద్రతను పెంచేందుకు స్వదేశీ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్ 'కవచ్ 4.ా.' అమలును కూడా విస్తరిస్తున్నారు. 2026, జులై 22న లోక్‌సభలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించిన వివరాల ప్రకారం- దిల్లీ- ముంబయి, దిల్లీ- హావ్?డా రైలు కారిడార్లలో కలిపి 2490 రూట్ కిలోమీటర్లకు కవచ్ 4.ా. విస్తరించింది. కవచ్ 4.ా. లో రైలు కచ్చితమైన లొకేషన్ వివరాలు తెలుస్తాయి. ఇంకా పెద్ద రైల్వే యార్డుల్లో సిగ్నల్ సమాచారాన్ని మరింత మెరుగ్గా అందించడం, ఆప్టికల్ ఫైబర్ కేబుల్ ద్వారా స్టేషన్- టు- స్టేషన్ కమ్యూనికేషన్ సులభతరం అవడం వంటి సదుపాయాలు ఉన్నాయని మంత్రి చెప్పారు. ఈ వ్యవస్థను ఇప్పటికే ఉన్న ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌తో నేరుగా అనుసంధానం చేయొచ్చని వెల్లడించారు. మొత్తంగా ఇలా నాలుగు లైన్ల విస్తరణతో పాటు కవచ్ వంటి భద్రతా వ్యవస్థల అమలు ద్వారా దేశంలోని అత్యంత రద్దీ రైలు మార్గాల్ని అధిక సామర్థ్యం, మెరుగైన భద్రత, తక్కువ రవాణా ఖర్చులతో కూడిన రైల్వే నెట్‌వర్క్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోంది.

## పేద మహిళలకు ఏటా రూ. 40 వేలు

రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లో అధికార బీజేపీ, సమాజ్‌వాదీ పార్టీల మధ్య హామీల పోరు తీవ్రస్థాయికి చేరింది. రాష్ట్రంలో మూడోసారి పీఠాన్ని దక్కించుకోవాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ వ్యూహాలు రచిస్తుండగా... ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావాలని అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు హామీలను గుప్పిస్తోంది. యోగి ఆదిత్యనాథ్ మహిళల సంక్షేమం కోసం ఇప్పటికే కీలక ప్రకటనలు చేశారు. 60 ఏళ్లు దాటిన మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంతో పాటు, 12వ తరగతి పూర్తయిన 25 లక్షల మంది బాలికలకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందిస్తామని ప్రకటించారు. వీటితో పాటు 'రాణి లక్ష్మీబాయి పథకం' ద్వారా విద్యార్థినులకు 50 వేల ఉచిత స్కూటీలను పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు, అధికార పార్టీకి గట్టి పోటీ ఇస్తూ అఖిలేశ్ యాదవ్ 'స్త్రీ సమ్మాన్ సమృద్ధి యోజన' వేదికగా 10 భారీ హామీలతో ముందుకు వచ్చారు. పేద మహిళలకు ఏటా రూ. 40 వేలు ఆర్థిక సాయం అందించడమే కాకుండా, రాబోయే రోజుల్లో ఈ మొత్తాన్ని పెంచుతామని మాటిచ్చారు. ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, ప్రతి నెలా 2 రోజుల ప్రత్యేక సాధారణ సెలవులు, వితంతువులు, నిరుపేదలకు శాశ్వత గృహాల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. విద్యా రంగానికి సంబంధించి 12వ తరగతి బాలికలకు ఉచిత ల్యాప్‌టాప్‌లు, ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి ఫీజు మాఫీ, ప్రైవేట్ బడుల్లో సగం ఫీజు భరిస్తామని తెలిపారు. ప్రతి తహసీల్‌లో పీజీ కళాశాల, జిల్లాకో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు, మూతపడిన 26 వేల పాఠశాలలను తిరిగి తెరిపిస్తామని, మహిళలపై నేరాల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను నెలకొల్పుతామని వెల్లడించారు.

# సర్కార్ బడి బాలికల స్టార్టప్ కంపెనీ- రూ.1లక్ష పెట్టుబడితో హెయిర్ ఆయిల్ బిజినెస్

బడిలో ఉపాధ్యాయుడు ఇచ్చిన చిన్న ఛాలెంజ్, తల్లి ఇంట్లో తయారుచేసే ఆయుర్వేద కేశ తైలం (హెర్బల్ హెయిర్ ఆయిల్) ఈ రెండూ కలిసి నలుగురు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులను చిన్న వయసులోనే మహిళా పారిశ్రామికవేత్తలుగా మార్చేశాయి. హరియాణా యమునానగర్ జిల్లా లహర్‌పుర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 15 నుంచి 17 సంవత్సరాల వయసున్న నలుగురు బాలికలు సియా, రేణుక, నాన్సీ, దివ్య చదువుకుంటూనే సొంతంగా వ్యాపారం ప్రారంభించారు. హర్వోల్ అనే స్టార్టప్ ప్రారంభించి ఇదే బ్రాండ్ పేరుతో హెర్బల్ హెయిర్ ఆయిల్ బిజినెస్ స్టార్ట్ చేశారు. ఇప్పుడు ఏకంగా ఆస్ట్రేలియా, ఇటలీ వంటి దేశాలకు కూడా తమ ఉత్పత్తుల్ని ఎగుమతి చేస్తున్నారు. చదువుతో పాటు రోజూ సుమా గంట సమయం తమ స్టార్టప్ కోసం కేటాయిస్తున్నారు.

**వీరి ప్రయాణం ఎలా మొదలైందంటే?**

2025 నవంబర్‌లో ఈ విద్యార్థినుల ప్రయాణం మొదలైంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల్లో వ్యాపార ఆలోచనల్ని ప్రోత్సహించడానికి ఉపాధ్యాయుడు కన్వల్ జీత్ 'కుశాల్ బిజినెస్ ఛాలెంజ్' గురించి వివరించారు. అప్పుడే చిన్న పిల్లల్లో కూడా జుట్టు తెల్లబడటం వంటి సమస్యలు ఎక్కువగా ఉండటాన్ని గమనించిన విద్యార్థిని సియా- తన తల్లి రీనా దేవి ఇంట్లో తయారుచేసే మూలికా నూనె (హెర్బల్ ఆయిల్) గురించి ప్రస్తావించింది. నేచురల్ ఆయిల్‌కు మార్కెట్లో మంచి ఆదరణ ఉంటుందని భావించిన ఆ టీచర్, ఆ హోమ్ రెమెడీని బ్రాండెడ్ ప్రొడక్ట్‌గా మార్చమని ప్రోత్సహించారు. ఈ క్రమంలోనే సహజమైన హెయిర్ ఆయిల్ తయారు చేయాలనే ఆలోచనతో నలుగురు బాలికలు కలిసి ప్రొడక్ట్‌ను అభివృద్ధి చేశారు. వినియోగదారుల నుంచి కూడా మంచి స్పందన రావడంతో తర్వాత హెర్బల్ షాంపూ, హెయిర్ సీరమ్‌ను కూడా తమ ప్రొడక్ట్స్ జాబితాలో చేర్చారు. ప్రస్తుతం హెర్బల్ హెన్నాను కూడా తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

**పోటీల్లో సత్తా చాటి రూ. 1 లక్ష గెల్చుకున్నారు!**

కుశాల్ బిజినెస్ ఛాలెంజ్‌లో ఈ హర్వోల్ ఆయిల్ టీమ్- స్కూల్, బ్లాక్, జిల్లా స్థాయిల్లో మొదటి స్థానాన్ని సాధించింది. రాష్ట్ర స్థాయిలో కూడా టాప్- 10 లో నిలిచింది. ఈ క్రమంలో ఆ బాలికలకు మొత్తం రూ. 1 లక్ష ప్రైజ్‌మనీ లభించింది. రేణుక తెలిపిన వివరాల ప్రకారం- జిల్లా స్థాయిలో రూ. 25 వేలు, రాష్ట్ర స్థాయిలో రూ. 75 వేలు వచ్చాయి. ఈ మొత్తాన్ని ఎవరికి వారు ఖర్చు చేయకుండా వ్యాపారంలోనే పెట్టుబడి పెట్టారు. మొదట ఇంట్లోనే ఉత్పత్తులు తయారు చేసి ప్యాక్ చేసేవారు. అమ్మకాలు పెరగడంతో ఇప్పుడు ఒక షాప్‌ను అద్దెకు తీసుకొని అక్కడి నుంచి ప్రొడక్ట్స్ తయారీ, వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

**గ్రామాల్లో ప్రచారం- సోషల్ మీడియాలో మార్కెటింగ్**

ప్రారంభంలో ఈ బాలికలకు తమ ప్రొడక్ట్స్‌ను విక్రయించడం అంత సాఫీగా ఏం సాగలేదు. నాన్సీతో పాటు టీమ్ సభ్యులు గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి హెర్బల్ ఉత్పత్తుల తయారీ విధానం, అందులో ఉపయోగించే పదార్థాల గురించి ప్రజలకు వివరించారు. తర్వాత స్థానిక చిన్న దుకాణాలను సంప్రదించి తమ ఉత్పత్తుల్ని విక్రయించడం ప్రారంభించారు. క్రమంగా కస్టమర్ల నుంచి వచ్చిన రెస్పాన్స్‌తో హర్వోల్ ఉత్పత్తులకు గుర్తింపు పెరుగుతూ వచ్చింది. బాలికలు సోషల్ మీడియాలో హర్వోల్ పేరుతో ఇన్‌స్టాగ్రామ్ పేజీని కూడా క్రియేట్ చేశారు. ఇక్కడ ప్రొడక్ట్స్ ఫొటోలు, వివరాలు, కస్టమర్లు అభిప్రాయాల్ని పంచుకోవడం ద్వారా కొత్త వినియోగదారుల్ని ఆకర్షిస్తున్నారు. హర్వోల్ ఉత్పత్తులకు విదేశాల నుంచి కూడా మంచి స్పందన లభించింది. ఒక కస్టమర్ ఈ హర్వోల్ ప్రొడక్ట్‌ను ఆస్ట్రేలియాలో ఉన్న తన బంధువులకు పంపించారు. అక్కడ కూడా ఈ హెయిర్ ఆయిల్‌కు వస్తున్న స్పందనతో బాలికలపై ప్రశంసలు కురుస్తున్నాయి. తాజాగా ఇటలీ నుంచి కూడా ఆర్డర్ వచ్చినట్లు సియా తెలిపింది. 2025 నవంబరులో తమ వ్యాపారం ప్రారంభమైనప్పటి నుంచి హర్వోల్ ద్వారా దాదాపు రూ. 1 లక్ష ఆదాయం వచ్చిందని దివ్య చెప్పింది. సోషల్ మీడియా ద్వారా వచ్చే ఆర్డర్లు కూడా క్రమంగా పెరుగుతున్నాయని పేర్కొంది. సియా తల్లి రీనా దేవి కూడా వారి సక్సెస్ గురించి మాట్లాడారు. 'నేనేదో ఇంటి అవసరాల కోసం, ఇరుగు పొరుగు వారి కోసం మాత్రమే ఈ నూనెను చేసేదాన్ని. నా కూతురు, ఆమె స్నేహితులు ఈ చిట్కాను పెద్ద బిజినెస్ ఐడియాగా మార్చి విజయం సాధించడం నాకెంతో గర్వకారణంగా ఉంది.' అని సంతోషం వ్యక్తం చేశారు.

## నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడిన మోదీ



పొరుగుదేశం నేపాల్‌లో భారీ వరదలు బీభత్సం సృష్టించాయి. టిబెట్ సరిహద్దుకు సమీపంలోని ప్రాంతాల్లో బుధవారం ఉదయం ఒక్కసారిగా వరద ఉద్ధృతి పెరగడంతో భారీ నష్టం సంభవించింది. నదీ పరివాహక ప్రాంతాల్లోని గ్రామాలు నీట మునిగాయి. కీలక మౌలిక వసతులు దెబ్బతిన్నాయి. పలు జలవిద్యుత్ ప్రాజెక్టులు వరద ప్రభావానికి గురయ్యాయి. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో ఫోన్‌లో మాట్లాడారు. అవసరమైన అన్ని సహాయసహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

**నేపాల్ ప్రధానికి మోదీ ఫోన్**

భారీ వరదల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో ఫోన్‌లో మాట్లాడారు. వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో నేపాల్ ప్రజలకు భారతీయులంతా అండగా ఉంటారని మోదీ హామీ ఇచ్చారు. నేపాల్‌కు అవసరమైన అన్ని రకాల మానవతా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సహాయక చర్యలు, సహాయ బృందాల సమన్వయంపై ఇరు దేశాల బృందాలు సన్నిహితంగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు.

**నేపాల్‌కు భారత్ సహాయం**

వరద బాధిత నేపాల్‌కు భారత్ అత్యవసర సాయాన్ని పంపేందుకు సిద్ధమైంది. భారత వాయుసేన విమానాల ద్వారా మందులు, ఆహార పదార్థాలు, ఇతర నిత్యావసర సామగ్రిని తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ మానవతా సహాయం, విపత్తు సహాయక చర్యలలో భాగంగా ఈ సామగ్రిని పంపుతున్నారు. పరిస్థితిని బట్టి జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం సిబ్బందిని కూడా నేపాల్‌కు పంపే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో గాలింపు, రక్షణ, సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

**భారత్-నేపాల్ సరిహద్దులో అప్రమత్తత**

భారీ వరదల నేపథ్యంలో భారత్ కూడా అప్రమత్తమైంది. భారత్-నేపాల్ మధ్య ఉన్న 1,751 కిలోమీటర్ల అంతర్జాతీయ సరిహద్దు వెంబడి సశస్త్ర సీమా బల్ (ఎస్?ఎస్?బీ) తన అన్ని విభాగాలను అప్రమత్తం చేసింది. సహాయ, రక్షణ చర్యల కోసం మొత్తం 18 బృందాలను మోహరించినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఏడు బృందాలను అత్యవసర పరిస్థితుల్లో రంగంలోకి దించేందుకు సిద్ధంగా ఉంచారు. కోషి, నారాయణి నదీ పరివాహక ప్రాంతాల్లో నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందన్న వాతావరణ అంచనాల నేపథ్యంలో ఎస్ఎస్‌బీ అప్రమత్తంగా ఉంది. నేపాల్‌లోని చిన్న నదుల్లోనూ ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. భారత్‌లోనూ ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని ఘఘ్రా/కర్ణాలి, మహాకాళీ నదీ వ్యవస్థలకు ఆనుకుని ఉన్న సున్నిత ప్రాంతాలపై నిఘా పెంచారు. వరద పరిస్థితులు, నీటి ప్రవాహాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

**గల్లంతైన వారిలో భారతీయులు**

భారీ వరదల తర్వాత నేపాల్‌లో దాదాపు 400 మంది గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. వీరిలో 105 మంది భారతీయులు, 37 మంది ఎన్‌ఆర్‌ఐలు ఉన్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా టిబెట్ సరిహద్దుకు ఆనుకుని ఉన్న రసువా జిల్లాలో వరదల ప్రభావం తీవ్రంగా ఉంది. గ్రామాలు, రహదారులు, ఇతర కీలక మౌలిక వసతులు దెబ్బతినడంతో సహాయక చర్యలకు సవాళ్లు ఎదురవుతున్నాయి. గల్లంతైన వారి కోసం అధికారులు గాలింపు, సహాయక చర్యలను ముమ్మరం చేశారు.

**స్పందించిన కాంగ్రెస్**

ఇదిలా ఉండగా, నేపాల్ వరదల వల్ల జరిగిన ప్రాణనష్టం, విధ్వంసపై కాంగ్రెస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. పొరుగు దేశానికి సాధ్యమైనంత మానవతా సహాయాన్ని అందించాలని కేంద్రాన్ని కోరారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కోరారు. వరదల్లో గల్లంతైన భారతీయులను గుర్తించి, వారి కుటుంబాలకు సహాయం అందించాలని చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## కుప్పకూలిన ఇరాన్ కరెన్సీ.. ఒక డాలర్‌కు 20 లక్షల రియాల్స్!



ఇరాన్ కరెన్సీ రియాల్ చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఫ్రీ మార్కెట్‌లో ఒక అమెరికా డాలర్ విలువ ఏకంగా 2 మిలియన్ల (20 లక్షల) ఇరానియన్ రియాల్స్‌కు చేరింది. అమెరికా విధించిన కఠిన ఆంక్షలు, ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న యుద్ధం కారణంగా ఇరాన్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ఈ పరిణామాలతో సుమారు 9.2 కోట్ల జనాభా ఉన్న ఆ దేశంలో ప్రజల జీవనం దుర్భరంగా మారింది. అల్ జజీరా ప్రచురించిన ఒక కథనం ప్రకారం, దశాబ్దాలుగా కొనసాగుతున్న అంతర్జాతీయ ఆంక్షలు, ముఖ్యంగా అణు కార్యక్రమంపై విధించిన ఆంక్షలు ఇప్పటికే ఇరాన్ ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచాయి. దీనికి తోడు, ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రారంభమైన యుద్ధం పరిస్థితిని మరింత దిగజార్చిందని ఆ కథనం పేర్కొంది. కరెన్సీ విలువ పడిపోవడంతో దేశంలో ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోయింది. ఈ కరెన్సీ పతనం సామాన్యుడి జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. యుద్ధానికి ముందు 2 మిలియన్ల రియాల్స్‌కు దాదాపు 4 కిలోల టమాటాలు, అర కిలో చికెన్, లీటర్ వంట నూనె వచ్చేవి. కానీ ఇప్పుడు అవే డబ్బులకు వాటిలో సగం కూడా రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. టమాటాల ధర 71 శాతం, చికెన్ ధర 74 శాతం, వంట నూనె ధర 177 శాతం పెరిగాయి. నిత్యావసరాలకే ఈ పరిస్థితి ఉంటే, మందుల ధరల పెరుగుదల మరింత తీవ్రంగా ఉంది. ఉదాహరణకు, ఇన్సులిన్ ధర 642 శాతం పెరిగింది. ధరల పెరుగుదలతో ప్రజలు మాంసం, చికెన్, కొత్త బట్టలు వంటివి కొనడం పూర్తిగా తగ్గించుకున్నారు. ప్రభుత్వ కనీస వేతనం నెలకు సుమారు 166 మిలియన్ రియాల్స్ (దాదాపు 82 డాలర్లు) ఉండగా, ఖర్చులు మాత్రం ఆకాశాన్నంటాయి. టెహరాన్‌లోని ఒక రిటైల్ వ్యాపారి తన అమ్మకాలు 40 శాతం పడిపోయాయని, చాలా వ్యాపారాలు మూతపడే ప్రమాదంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక ఆంక్షలు, యుద్ధం వల్ల దెబ్బతిన్న ఉత్పత్తి, అమెరికా నౌకాదళ దిగ్బంధనం, అంతర్జాతీయ మార్కెట్లకు దూరం కావడం వంటివి ఈ సంక్షోభానికి ప్రధాన కారణాలని విశ్లేషకులు చెబుతున్నారు. నెల జీతంతో నెల రోజుల అవసరాలు ఎంతవరకు తీరుతాయన్నదే ఇప్పుడు ఇరాన్ ప్రజల ముందున్న అతిపెద్ద ప్రశ్నగా మారింది. కాగా, ఇరాన్‌లో పెద్ద సంఖ్యలను సులభంగా చెప్పేందుకు 10 రియాల్స్‌ను ఒక "టోమన్"గా వ్యవహరిస్తుంటారు.

# అనంతలో వేడివేడిగా జిల్లా పరిషత్ సమావేశం




## సభ్యులు తెలిపిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలిలి

### జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ

**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 27 :** జెడ్పి సర్వసభ్య సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో గురువారం జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించగా, సమావేశంలో హిందూపురం ఎంపీ బికె. పార్థసారథి, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్ఓ కొండయ్య, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు, ఆయా శాఖల ఉమ్మడి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మమాట్లాడుతూ ఐదేళ్ల జడ్పీ పాలనా కాలం ముగింపుపై ధన్యవాదాలు తెలుపుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి, జిల్లా సమగ్రాభివృద్ధికి శ్రమించామన్నారు. ప్రజా ప్రతినిధులుగా స్వీకరించిన బాధ్యతను ఐదేళ్ల పాటు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా ప్రజల సమస్యలను నిరంతరం సభ దృష్టికి తీసుకువస్తూ, వాటి పరిష్కారం కోసం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేయడం జరిగిందన్నారు. కరోనా వంటి మహమ్మారి విపత్తులు, తుఫానులు, వరదలు వంటి అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగామన్నారు. సభలో నిరంతరం సాగునీరు, తాగునీరు, వ్యవసాయం, విద్య, వైద్యం, రహదారుల నిర్మాణం, పారిశుద్ధ్యం, పశుసంవర్ధక రంగం మరియు గ్రామీణాభివృద్ధికి సంబంధించిన కీలక సమస్యలపై విస్తృతంగా చర్చించి నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు, తాగునీటి కొరత, రైతుల సమస్యలు, ఎంపీడీవోల కొరత మరియు గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను సభ్యులందరూ సభ దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేశారన్నారు. జెడ్పి పాలకమండలి ఐదేళ్ల పదవీ కాలం పూర్తయిన సందర్భంగా, ఈ ప్రయాణంలో పూర్తి సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

– లిఈ సందర్భంగా హిందూపురం ఎంపీ బికె.పార్థసారథి మాట్లాడుతూ ఆత్మకూరు – అనంతపురం రూరల్ పరిధిలో తాగునీటి పైప్లైన్ కోసం 90 కోట్లు మంజూరయ్యాయని, ప్రభుత్వం నిధులు ఇచ్చినా పనులు ఎందుకు పూర్తి చేయలేదని, ఎల్.నినో పరిస్థితుల వలన త్రాగునీటి సమస్య జఠిలంగా ఉందని, ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల పనులు పూర్తి చేయడం లేదని, వెంటనే పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మడకశిర ప్రాంతం కరువు ప్రాంతం అని, మడకశిర, అమరాపురంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, సంబంధిత ఎస్ఈలు డిఈలతో సమావేశం పెట్టుకొని సమస్య పరిష్కరించాలని కోరారు. తమ కూటమి ప్రభుత్వానికి రైతులపై అవ్యాజమైన ప్రేమ ఉందని, 3800 కోట్లు ఖర్చు చేసి హెచ్.ఎన్.ఎస్.ఎస్ కాలువను వెడల్పు చేసి నీరు తీసుకువచ్చామన్నారు. మల్యాల నుంచి కుప్పం వరకు త్రాగు, సాగునీరు అందిస్తున్నామన్నారు.

– లిఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ రెండేళ్లుగా అనంతపురం అర్బన్ కు సంబంధించి త్రాగునీటి పైప్లైన్ పనులు చాలా పెండింగ్ ఉన్నాయని, రూరల్ లో త్రాగునీటి సమస్య ఉందని, రెండేళ్ల నుంచి కాంట్రాక్టర్ సమస్య ఉందని, పనులను పూర్తి చేయాలన్నారు. రెండేళ్లుగా పనులు చేయకున్నా కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోలేదని.. ఆ కాంట్రాక్టర్లపై మీకు ఎందుకు అంత ప్రేమ అని అన్నారు. నాలుగు పంచాయతీలలో ఉన్న తాగు నీటి సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లారు. గత రెండేళు ్లగా పనులు చేయకున్నా.. ఎందుకు కాంట్రాక్టర్లను తొలగించలేదని, ఈ విషయంపై ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. రెండేళ్లుగా ఇలాగే ఉంటే వచ్చే వేసవిలో తాగునీటి సమస్యను ఎలా ఎదుర్కోవాలన్నారు.

– లిఈ సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణకు మరియు సాగునీటి నిర్వహణకు సంబంధించి యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల తక్షణ పరిష్కారం కోసం 9550480972 కంట్రోల్ రూమ్ నంబర్ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.గ్రామ పంచాయతీ స్థాయిలో చిన్న చిన్న బోర్లు, పైప్లైన్ మరమ్మతులను పంచాయతీ నిధులతోనే తక్షణమే పూర్తిచేస్తారని, మరింత నిధులు అవసరమైతే డెప్యూటీ ఎంపిడిఓ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ పర్యవేక్షణలో మండల పరిషత్ నిధులను వినియోగిస్తారన్నారు. మరమ్మతుల కోసం డిఎంఎఫ్ (డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్) నుండి 4 కోట్లు, అత్యవసర నిధుల కింద 48 లక్షలు, మరియు జిల్లా పరిషత్ నిధుల నుండి 60 లక్షల రూపాయలను కేటాయించామన్నారు. ఫిర్యాదులు వచ్చిన 24 గంటల్లోనే సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్డబ్ల్యూఎస్, సత్యసాయి తాగునీటి పథకాల సిబ్బందికి సంబంధించి గత 2–3 నెలల పెండింగ్ వేతనాలను ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ఆమోదంతో పూర్తిగా క్లియర్ చేయడం జరిగిందన్నారు. ఎల్.నినో నేపథ్యంలో జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే 40 నుండి 50 శాతం వరకు తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. హెచ్.ఎల్.సి నుంచి నీటి కేటాయింపు గతంలో 25 టిఎంసిల వరకు ఉండగా, ఈ సంవత్సరం 'ప్రో–రాటా' పద్ధతిన కేవలం 16 టిఎంసిలు మాత్రమే కేటాయించారని, దీనివల్ల ్రాూదీ= కి చేరుకునే నీరు 9 నుండి 10 టిఎంసిలకు మాత్రమే పరిమితమయ్యే అవకాశం ఉందన్నారు.

– లిఈ సందర్భంగా పలువురు సభ్యులు తమ సమస్యలను తెలియజేశారు. నార్పల జడ్పిటిసి నాగరత్నమ్మ మాట్లాడుతూ కొత్త పెన్షన్లు ఇప్పించాలని, తల్లికి వందనం కింద రెండవ విడత అందించాలని, ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలని, కేజీబీవీ రెసిడెన్షియల్ స్కూల్స్ లో మరుగుదొడ్లు, పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలని కోరారు. బుక్కరాయసముద్రం జడ్పిటిసి మాట్లాడుతూ మండలంలోని సిద్ధరాంపురంలో తాగునీటి సమస్య ఉందని, నాలుగైదు రోజులకు ఒకసారి నీరు వస్తున్నాయని, సమస్య పరిష్కరించాలని కోరారు. లి

– ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు ఆయా శాఖల ఉమ్మడి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పై కె ఎస్ ప్రసాద్ వ్యాఖ్యలు గర్హనీయం

ఆకుల శ్రీనివాస్ కుమార్ ఖండనలి

**అంకుశం న్యూస్ విజయవాడ, ఆగస్టు 27:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై రాజకీయ విశ్లేషకుడు అని చెప్పుకునే కే.ఎస్. ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు గర్హనీయమని సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాజకీయ విశ్లేషకుడు కే.ఎస్. ప్రసాద్ ఇటీవల ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలు దారుణమని, వాటిని సభ్య సమాజమంతా తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ఎంతోమంది అభిమానాన్ని పొంది, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడిపై ఇలాంటి బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యలు చేయడం ఎంతమాత్రం తగదని హితవు పలికారు. ఎంతో ప్రజాదరణ కలిగిన పవన్ కళ్యాణ్ ఆదర్శ భావాలు గల రాజకీయవేత్త అని, అటువంటి వ్యక్తిపై దురుద్దేశ పూర్వకంగా ప్రసాద్ వ్యాఖ్యలు చేయడం తగదని హెచ్చరించారు. రాజకీయవిమర్శలు లేదా విశ్లేషణలు ప్రజాస్వామ్య బద్ధంగా, గౌరవప్రదంగా ఉండాలి తప్ప, పరువు నష్టం కలిగించేలా లేదా వ్యక్తిగత ద్వేషాన్ని వెళ్లగక్కేలా ఉండకూడదనీ ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న పవన్ కళ్యాణ్ పై దురుద్దేశపూర్వకంగా చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ పై ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్న ప్రసాద్ కి మతి భ్రమించి ఉంటుందని ఎద్దేవా చేశారు. ఇటువంటి అవాస్తవ, విద్వేషపూరిత వ్యాఖ్యలను ప్రజాస్వామ్యవాదులు, జనసేన నాయకులు, అభిమానులు ఎవరూ సహించబోరని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ఇండస్ వివా" కు ఎఫ్ఐ ఇండియా ప్రతిష్టాత్మక అవార్డు

ముంబైలో స్వీకరించిన కంపెనీ డైరెక్టర్ మండలనేని సుబ్రహ్మణ్యం



**అంకుశం న్యూస్ విశాఖపట్నం ఆగస్టు 27** మెరుగైన ఆరోగ్య ఆహార లి ఉత్పత్తుల తయారీ రంగంలో అసాధారణమైన లక్ష్యాలను సాధించి, నాణ్యమైన ప్రోడక్ట్ లను మార్కెట్లో విక్రరిస్తున్న ఇండస్ వివా హెల్త్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతిష్టాత్మకమైన ఎఫ్ఐ ఇండియా అవార్డును కైవసం చేసుకుంది. బుధవారం రాత్రి ముంబైలో జరిగిన ఎఫ్ఐ ఇండియా ఫోర్త్ ఎడిషన్ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో ఇండస్ వివా హెల్త్ సైన్సెస్ డైరెక్టర్ మండలనేని సుబ్రహ్మణ్యం అవార్డును అందుకున్నారు. బెంగళూరుకు చెందిన ఇండస్ వివా హెల్త్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ మెరుగైన జీవనానికి కట్టుబడి నాణ్యమైన ఉత్పత్తులను అందించడానికి అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తోంది. ఐ పల్స్, ఐ కేర్, ఐ కాఫీ, ఐ గ్లో, ఐ స్లిమ్, ఐ గైన్ పేరిట ఆహార ఉత్పత్తులను మార్కెట్లో విక్రయిస్తోంది. అకాయ్ బెర్రీ ప్రధానంగా ఉండడంతో పాటు 15 పండ్లతో కూడిన ఐ పల్స్ ను ఫ్రూట్ డ్రింక్ గా అమ్ముతారు. ఇమ్యూనిటీ బూస్టింగ్ కు, ఎనర్జీ కోసం ఈ పానీయం ఉపకరిస్తుందని చెబుతారు. ఐ స్లిమ్ బరువు తగ్గడానికి, ఐ గ్లో చర్మ సౌందర్యానికి, ఐ గైన్ బరువు పెరగడానికి అని చెప్పే ప్రోడక్ట్ లకు మార్కెట్లో మంచి గిరాకీ ఉంది. (డయాబెటిస్) మధుమేహం ఉన్నవారికి అని చెప్పే ఐ కాఫీ బ్లాక్ తో పాటు ఐ కాఫీ క్రీమర్ కు వినియోగదారుల నుండి మంచి ఆదరణ లభిస్తోంది. ఇండస్ వివా హెల్త్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ అందించే ఈ ఉత్పత్తులను ఆహార సప్లిమెంట్లుగా మాత్రమే కంపెనీ చెబుతుంది. పుష్కర కాలంగా ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ మెరుగైన జీవనానికి దోహదపడేలా అంకితభావంతో ఉత్పత్తులు తయారు చేసే ఇండస్ వివా హెల్త్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కు ప్రతిష్టాత్మకమైన ఎఫ్ఐ ఇండియా అవార్డు దక్కడం పట్ల వ్యాపార, వాణిజ్య వర్గాల తో పాటు వినియోగదారుల్లో కూడా హర్షం వ్యక్తం అవుతోంది.

## జడ్పీ సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్...



**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు : 27** రెండేళ్లుగా పనులు చేయకున్నా. ఎందుకు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోలేదని. ఆ కాంట్రాక్టర్లపై మీకు ఎందుకు అంత ప్రేమ అని అధికారులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిలదీశారు. అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీ పార్థసారథి , ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. నాలుగు పంచాయతీలలో ఉన్న తాగు నీటి సమస్యలను ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. గత రెండేళు ్లగా పనులు చేయకున్నా..ఎందుకు కాంట్రాక్టర్లను తొలగించలేదని ఈ విషయంపై ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన ఎందుకు పట్టించుకోవడంలేదని నిలదీశారు. ఇప్పటికే నోటీసులు ఇచ్చామని అధికారులు వివరించినా.. రెండేళ్లుగా ఇలాగే ఉంటే వచ్చే వేసవిలో తాగునీటి సమస్యను ఎలా ఎదుర్కోవాలని ప్రశ్నించారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఆ కాంట్రాక్టర్లను తొలగించి కొత్తవారికి పనులు అప్పజెప్పి పూర్తయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు సభలో వైసీపీ నాయకులు గందరగోళం సృష్టించడానికి ప్రయత్నించగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ధీటుగా స్పందించారు. ఇందులో ముఖ్యంగా హెచ్.ఎల్.సి, హంద్రీనీవా కాలువల నుంచి వచ్చే నీటిని. సాగుకు ఇవ్వాలని వైసిపి నాయకులు డిమాండ్ చేయగా.. ఈసారి సూపర్ ఎల్–నినో ప్రభావం ఉండటం వలన కేవలం తాగునీటికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లలో ఏ రోజైనా హంద్రీనీవా, హెచ్.ఎల్.సి కాలువల గురించి పట్టించుకున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు హంద్రీనీవాకు ప్రత్యేక విధులు కేటాయించారని పేర్కొన్నారు. అలాగే జడ్పిటిసి, ఎంపీటీసీలు అలవెన్స్ లు ఇవ్వలేదని ప్రభుత్వాన్ని తప్పుపట్టే ప్రయత్నం చేశారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఘాటుగా స్పందించారు. గత సమావేశాల్లో మీరు ఈ విషయాన్ని చెప్పి ఉంటే.. కచ్చితంగా ఇప్పటికే వాటిని చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకునేదని అన్నారు. అప్పుడు చెప్పకుండా ఇప్పటికిప్పుడు ఏదో జరిగిపోయింది అన్నట్టుగా చెప్పడం ఏంటని నిలదీశారు. అలాగే గత ప్రభుత్వంలో వీటి గురించి ఏరోజైనా నిలదీశారా అని సభ్యులను ప్రశ్నించారు. వసతి గృహాలు పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయంటూ వైసీపీ నాయకులు చెప్పగా మంత్రి నారా లోకేష్ వచ్చిన తర్వాతే విద్యా శాఖలో అనేక మార్పులు వచ్చాయని... ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి ప్రభుత్వ విద్యా సంస్థల్లో పిల్లలు చేరుతున్నారన్నారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సమాధానం ఇచ్చారు.

## మంత్రి సత్య కుమార్ ఆధ్వర్యంలో నేతన్న సేవలో పథకం అమలు పై ప్రత్యేక సమావేశం



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 27** ధర్మవరం చీణూ కార్యాలయంలో =ణూ, చేనేత శాఖ అధికారులతో 'నేతన్న సేవ' పథకం అమలుపై మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. పథకం కింద అర్హత ఉన్నవారిలో ఎంతమందికి ప్రయోజనం అందింది, ఇంకా ఎంతమందికి అందలేదు, అందకపోవడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ అంశంపై ఇప్పటికే సంబంధిత శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మ గారు, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్, కలెక్టర్ తదితర ఉన్నతాధికారులతో చర్చించిన విషయాన్ని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు అధికారులకు తెలియజేశారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ 'నేతన్న సేవ' పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ఒక్కరికి కూడా అన్యాయం జరగకూడదని, ఎక్కడైనా అర్హుడికి అన్యాయం జరిగితే సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి పారదర్శకంగా చేరేలా ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశం లో ధర్మవరం బీజేపీ పట్టణ అధ్యక్షులు జింకా చంద్ర శేఖర్ రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్, చేనేత అధికారులు ఆర్ డి ఓ తదితరులు పాల్గొన్నారు

## మాజీఎమ్మెల్యే మనవరాలు పుట్టినరోజు సందర్భంగాశ్రీవెంకటేశ్వర స్వామికి కేజీవెండి కాసుల పేరు బహుకరించిన ప్రముఖయూరాలజిస్ట్ డాక్టర్ గౌతమ్‌రెడ్డి దంపతులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 27:** అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతుల మనుమరాలు, గౌతమ్ యూరాలజీ అండ్ కిడ్నీ సెంటర్ అధినేత ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ సత్తి గౌతమ్‌రెడ్డి శ్రీమతి ప్రియాంక దంపతుల చిన్న కుమార్తె చిరంజీవి సాన్విక మొదటి జన్మదినాన్ని పురస్కరించుకుని డాక్టర్ గౌతమ్ రెడ్డి దంపతులు కుమార్తెలు చిరంజీవి అవంతిక మరియు చిరంజీవి సాన్విక తో కలిసి బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి కిలో వెండి కాసులపేరును బహుకరించారు. ఈ శుభసందర్భంగా డాక్టర్ గౌతమ్‌రెడ్డి దంపతులు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పుట్టినరోజు వేడుకలను స్వామివారి సన్నిధిలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొవ్వూరి వెంకటరామారెడ్డి శ్రీమతి వరలక్ష్మి దంపతులు, నల్లమిల్లి వెంకటరెడ్డి (నేషనల్) శ్రీమతి భారతి దంపతులు, వెంకటేశ్వర రైస్ మిల్ నెంబర్ వన్ అధినేత నల్లమిల్లి అచ్యుతరామారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు చిన్నారి సాన్వికకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆశీర్వదించారు.

## సమాజ జాగృతి - డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణమే ధ్యేయం

### ఎంఎస్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రాజశేఖర్



**అంకుశం న్యూస్ ఉరవకొండ ఆగస్టు 27 :** సమాజ జాగృతి డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణమే ధ్యేయమని మహాజన సామాజిక అభ్యుదయ సమాజ్ సంగం ద్యేయమని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రాజశేఖర్ పేర్కొన్నారు. మహాజన సామాజిక అభ్యుదయ సమాజ్, మరియు మహాజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సమాజ జాగృతి -- డ్రగ్స్ రహిత భారత్" కార్యక్రమంలో భాగంగా, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై ప్రజలు, యువతలో అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం ఉరవకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను విడుదల చేసి ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి నుంచి యువతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు,విద్యార్థులు మరియు యువత సహకరించాలని కోరారు. డ్రగ్స్ వాడకం వలన నేటి యువత వారి బంగారు భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.నేటి యువత రేపటి భారతదేశ నిర్మాణకులని,భావి భారత పౌరులని అలాంటి వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సెప్టెంబర్ 23వ తేదీన అనంతపురంలో నిర్వహించనున్న "సమాజ జాగృతి -- డ్రగ్స్ రహిత భారత్" కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు,నియోజకవర్గ కార్యదర్శి చిన్న రాయుడు,మాజీ సర్పంచ్ చాబాల జగదీష్,ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయ్ నియోజకవర్గ అధ్యక్షులు ఆనంద రాజు, సిపిఐ సహాయక కార్యదర్శి సుల్తాన్,ఎమ్మార్పీఎస్ నాయకులు పోలేరు,రాకెట్ల శ్రీరాములు,ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఉరవకొండ కార్యదర్శి సీఎం గోవింద్,పిఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.హిరణ్య, ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి పృధ్విరాజ్, ఎం ఎస్ ఎఫ్ నాయకులు గణేష్, ఎం ఎస్ పి ఎస్ జిల్లా కార్యదర్శి నాగరాజు,మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 28 వతేది చేనేత సమస్యలపై ధర్మవరం ఆర్ డి ఓ కార్యాలయం ఎదుట ధర్నా

### చేనేత నాయకులు జింకా చలపతి పిలుపు



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 27** ధర్మవరం ఆర్ డి ఓ కార్యాలయం ఎదుట శుక్రవారం 28 వతేది చేనేత సమస్యలు పై ధర్నా నిర్వహిస్తున్నట్లు ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు జింకా చలపతి పిలుపు నిచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వం ఇచ్చే నేతన్న సేవలో సహాయం రూ 25 వేలు అర్హులకు అందలేదని ఆరోపించారు.ఈ విధంగా నిరాశ పడిన చేనేత కార్మికులు ఇంకా ఎందరో వున్నారని వారికి వెంటనే ప్రభుత్వం నేతన్న సేవలో మంజూరు చేయాలని జింకా చలపతి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.